జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం11 అక్టోబర్ 2025 www.prajajyothinews.com పేజీలు :10

## ఘనంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జన్మదిన వేడుకలు

వివరాలు 5లో..





# హైదరాబాద్ అడ్డాగా...
# డ్రగ్స్ విక్రయాలు

**- అంతర్ రాష్ట్ర డ్రగ్స్ రాకెట్ ని పట్టుకున్న రాచకొండ కమిషనర్ రేట్ పోలీస్ టీం**

**- రాచకొండ పోలీస్ కమిషనర్ ఐపీఎస్ సుధీర్ బాబు**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి అంతర్రాష్ట్ర డ్రగ్స్ అమ్మకాలు కొనసాగిస్తున్న ముఠాను సంయుక్తంగా మల్కాజ్ గిరి ఎస్ఓటి, కీసర పోలీసులు పట్టుకోవడం జరిగింది. రాజస్థాన్ చెందిన వ్యక్తి లోకేష్ భారత్ అతని తల్లిదండ్రులు వ్యవసాయ పనులు చేసుకునేవారు అతడు టెన్త్ వరకు చదివాడు తర్వాత బట్టల షాపులో కొద్ది రోజులు పని చేశాడు డెలివరీ బాయ్ గా పని చేసేవాడు షార్ట్ టర్మ్ లో హోటల్ మేనేజ్ మెంట్ చేశాడు కొంతకాలం గోల్డెన్ ఫామ్ హోటల్ లో పనిచేయడం జరిగింది అక్కడ హోటల్ మేనేజ్ మెంట్ మారిన తర్వాత అతన్ని జాబ్ నుంచి తీసివేయడం జరిగింది మూడు నెలలు ఖాళీగా ఉన్నాడు ఆ తర్వాత జగదీష్ గుజ్జర్ తో పరిచయం ఏర్పడింది ఆ పరిచయం కాస్త డ్రగ్స్ అమ్మకాల వైపు కొనసాగించారు త్వరగా లక్షాధికారి

వివరాలు6లో..

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి**

**బండ్లగూడ జాగీర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి**



## బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ మోసం బహిర్గతం..

- బీసీలను దారుణంగా మోసం చేసిన సీయం రేవంత్ రెడ్డి
- న్యాయస్థానంలో నిలబడని జివో తో మభ్యపెట్టారు
- కేంద్రంలో బీజేపీ కూడా వెన్నుపోటు పొడిచింది
- బీసీలకు మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు
- పరిగి మాజీ శాసనసభ్యులు కోప్పుల మహేష్ రెడ్డి

వివరాలు2లో..






## ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రానిక్స్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం

4లో..

## వారాహి ఫర్నిచర్ షాప్ ప్రారంభించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి



**బాలాపూర్ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)** మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నూతనంగా స్థాపించిన శ్రీ వారాహి ఫర్నీచర్ షాప్ ను టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీర్ పేట్ గ్రామ ప్రజలకు నాణ్యతతో కూడిన ఫర్నిచర్ తక్కువ ధరలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గజ్జెల రాంచందర్, నాయకులు పోరెడ్డి సురేందర్ రెడ్డి, రమేశ్, సురేష్, మహిపాల్ రెడ్డి, నాగరాజు, గ్రీన్ రిచ్ కాలని అధ్యక్షులు రమాకాంత్, మహిళలు పాల్గొన్నారు.

## రేపే 23వ పద్మశాలి దసరా మేళా



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)** పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని ఆటోనగర్ అనన్య ఎకో పార్క్ హరిణి వనస్థలి లో ఈ నెల 12న ఘనంగా నిర్వహించబోయే 23వ పద్మశాలి దసరా మేళా కు భారీ సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షులు పున్న నిర్మల గణేష్ నేత పిలుపునిచ్చారు. శుక్రవారం ఆటోనగర్ లోని హరిని వనస్థలిలో పద్మశాలి సంఘం సభ్యులతో పున్న నిర్మల గణేష్ ఆధ్వర్యంలో పద్మశాలి దసరా మేళాను పురస్కరించుకొని సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి దసరా మహిళా కమిటీ చైర్మన్ కౌకుంట్ల రవితేజ నేత విచ్చేయగా సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీల బలాన్ని ఐక్యతను చాటి చెప్పేందుకు ప్రతి సంవత్సరం పద్మశాలి దసరా మేలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పద్మశాలి దసరా మేళ 22 వసంతాలు పూర్తిచేసుకుని 23వ వసంతంలోకి అడుగుపెడుతుందన్నారు. ఈనెల 12న నిర్వహించే 23వ పద్మశాలి దసరా మేళాకు పద్మశాలి సోదరులు సోదరీమణులు భారీ సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో అందరినీ అలరించేలా సాంస్కృతిక కార్యక్రమాలు, ఉల్లాసపరిచే క్రీడలు, ప్రముఖుల సందేశాలు, సన్మాన సత్కారాల తో పాటుగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ నేత, మార్గదర్శకులు సీత ఆంజనేయులు నేత, గౌరవ సలహాదారులు బురుగు తులసీదాసు నేత, గౌరవ అధ్యక్షులు వేముల రాము నేత, రాపోలు సుధాకర్ నేత, మహిళా అధ్యక్షురాలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఛార్జిలను పెంచడం సరికాదు

### - సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి)** పెంచిన ఆర్ టి సి ఛార్జిలను తగ్గించాలని కోరుతూ నేడు సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొంతమంది పెట్టుబడిదారులకు కోట్లాది రూపాయలు ఇస్తూ, కోట్లాది మంది ప్రజలకు ఉపయోగపడే ఆర్ టి సి ఛార్జిలను పెంచడం అంటే ప్రభుత్వాలు ఉన్నవాళ్లకు ప్రజల నుండి వసులు చేసి పెట్టుబడిదారులకు పంచడానికే ఉన్నాయని,ఇది తెలుసుకోలేని ప్రజలు బూర్జువా పార్టీలకు ఓట్లు వెయ్యడం ద్వారా ఇలాంటి కష్టాలు వస్తాయని ప్రజలు వాటిని గ్రహించేంత వరకు కమ్యూనిస్టులుగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి పేద ప్రజల పై భారం పడకుండా నిర్ణయాలు తీసుకోవాలని,వెంటనే పెంచిన ఛార్జిలను తగ్గించి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్,ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్,సిపిఐ నాయకులు నర్సింహా రెడ్డి, వెంకటేష్,ఇమామ్,చంద్రయ్య,శ్రీనివాస్ చారీ,రాజు,సామెల్, యాదగిరి,నర్సింహ,చంద్రకాంత్,గురప్ప,ఆశప్ప,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఆత్మగౌరవం దెబ్బతీసే పార్టీలకు బొంద పెడతాం

## తెలంగాణలో సామాజిక న్యాయం రేవంత్ రెడ్డి తో సాధ్యం : గూడ ఐలయ్య గౌడ్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి)** బీసీల ఆత్మగౌరవని దెబ్బతీసే పార్టీలకు బొంద పెడతాం తెలంగాణలో సామాజిక న్యాయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సాధ్యం కాంగ్రెస్ నాయకులు అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ గాజులరామారం రోడా మేస్త్రి నగర్ లో అఖిలభారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ కమిటీ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం జరిగినది ఈ సమావేశంలో అఖిల భారత రాష్ట్ర దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షుడు గూడఐలయ్య గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం తీరని అన్యాయమని నోటికాడ ముద్దగుంజుకోవడం ధర్మం కాదని బీసీలను చిన్న చూపు చూసేపార్టీలను బొంద పెట్టాలని బీజేపీ టిఆర్ఎస్ వైఖరి ప్రకటించాలని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణనను జరిపి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నారని అన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేస్తే దేశానికి ఆదర్శవంతుడిగా నిలుస్తాడని అమలు కాకుండా కుట్రతో అడ్డుపడుతున్నారని వారికి బీసీలు బుద్ధి చెప్పాలని కోరారు భవిష్యత్ కార్యక్రమాన్ని అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జేబీ రాజు సంప్రదించి తెలంగాణలో బీసీ జేఏసీ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో పోరాటం నిర్వహిస్తామని కార్యచరణ త్వరలో ప్రకటిస్తామని అన్నారు ఈ సమావేశంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల్ అమర్ బాబు అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ అభి జె జేమ్స్ ప్రధాన కార్యదర్శి వై బాల్రాజుజాతీయ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి కి ఆహ్వాన పత్రం అందించిన మహా ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8(ప్రజా జ్యోతి)** మాదిగల అలయ్ బలయ్ ఆహ్వాన పత్రికను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి కి ఇచ్చి కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు, సందర్భంగా మాట్లాడుతూ మాదిగల అలయ్ బలయ్ కార్యక్రమం ప్రతి సంవత్సరం లాగానే అక్టోబర్ 12 న వి ఐ పి ఫంక్షన్ హాల్ సూరారం నందు ఎంతో ఘనంగా జరుపుకుంటున్నాము, కావున పార్టీలకు, సంఘాలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డ పాల్గొనవలసిన సందర్భం అని మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ మాదిగల ఐక్యత, ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే “మాదిగల అలయ్ బలయ్” వేడుకలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని సామాజిక సమరసతను బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. “మాదిగ సమాజ అభివృద్ధి కోసం పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరూ ఈ వేడుకకు రావాలని, ఇది కేవలం సాంస్కృతిక వేడుక మాత్రమే కాక, సమాజ ఐక్యతకు ప్రతీక” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహా ఎమ్ ఆర్ పి ఎస్ మీడియా ఇంచార్జి రాగాల ఆనంద్ కుమార్ మాదిగ ఎంఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెట్టు బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజీలో భారీగా నగదు చోరీ

### - ఘటనా స్థలాన్ని పరిశీలించిన రాచకొండ సిపి సుధీర్ బాబు





**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్10(ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని బ్రిలియంట్ కళాశాలలో భారీగా నగదు చోరీకి గురైనట్లు తమకు ఫిర్యాదు అందిందని అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మాధవరావు తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉల్లిగడ్ల వీరన్న(61) అనే వ్యక్తి ప్రిన్సిపాల్ గా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ లో సదరు ప్రిన్సిపాల్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ ఫిర్యాదులో గురువారం సాయంత్రం 6 గంటలకు క్లాసులు ముగిసిన తర్వాత బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాల గేటుకు తాళం వేయడం జరిగిందన్నారు. శుక్రవారం ఉదయం 8:45 గంటల సమయంలో కళాశాలలో ఏవో గా పని చేస్తున్న కేశినేని కుమార్ అనే వ్యక్తి నుండి తనకు ఫోన్ వచ్చిందని,గదికి వేసిన తాళం పగులగొట్టి అల్మారా లో ఉన్న డబ్బులు దొంగిలించారని తెలిపారు అన్నారు. వెంటనే ప్రిన్సిపాల్ అక్కడకు చేరుకొని పరిశీలించగా ఆఫీసు గదిలోని అల్మారాలు పగులగొట్టి 1,07,000,00 రూపాయలు నగదును తస్కరించినట్లుగా వారు గుర్తించారు. చోరీకి గురైన నగదు విద్యార్థుల నుండి ఫీజుల రూపంలో వసూలు చేసిందని ఆయన తెలిపారు. రాచకొండ సిపి సుధీర్ బాబు, ఎల్బీనగర్ డిసిపి అనురాధ, క్రైమ్ డిసిపి అరవింద్,అడిషనల్ డిసిపి కోటేశ్వరరావు, వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో సీసీటీవీ దృశ్యాలను సేకరిస్తున్నామని, దొంగతనానికి పాల్పడిన నేరస్తులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై. అశోక్ రెడ్డి తెలిపారు. ప్రిన్సిపాల్ పులిగట్ల వీరన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో నగదును బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎందుకు ఉంచారన్న అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి చెందిన ఇంజనీరింగ్ కళాశాల గా తెలుస్తోంది.

# ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రానిక్స్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం

## -మలయా యూనివర్సిటీతో కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ భాగస్వామ్యం



**హైదరాబాద్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) :** భారత దేశంలోని అగ్రశ్రేణి పరిశోధనాధారిత విద్యాసంస్థలలో ఒకటైన కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ(ా
క.ఎల్.ఇ.ఎఫ్), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రాథమికంగా ఉన్న ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రానిక్స్ ప్రయోగశాలను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రానిక్స్ అప్‌గ్రేడ్ చేసినట్లు కేఎల్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఇంజినీర్ కొనేరు లక్ష్మణ్ హవిష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రానిక్స్ ప్రారంభ వేడుక వడ్డేశ్వరం క్యాంపస్‌లో ఘనంగా జరిగిందన్నారు. ఈ పురోగతి కేఎల్ఈఎఫ్‌లో గ్లోబల్ రీసెర్చ్ సహకారం, సాంకేతిక ఆవిష్కరణల కొత్త అధ్యాయానానికి నాంది పలికిందన్నారు. మలేషియాలోని యూనివర్సిటి మలయా(క్యూఎస్ వరల్డ్ ర్యాంక్ 58)కి చెందిన లో డైమెన్షియల్ మెటీరియల్స్ రీసెర్చ్ సెంటర్(ఎల్.డి.ఎం.ఆర్.సి)తో దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని మరింత బలపరిచే దిశగా ఇదొక ముందడుగని అన్నారు. ఈ కేంద్రాన్ని మలేషియా కాన్సులేట్, చెన్నైకి చెందిన కాన్సుల్ జనరల్ సరవణ కుమార్ కుమారవసగం ప్రారంభించినట్లు చెప్పారు. ముఖ్య అతిథిగా ప్రొ.డాక్టర్ వాన్ హలిజా బింటి అబ్ద్, మజిద్, హెడ్, ఎల్‌డిఎంఆర్‌సి, యూనివర్సిటీ మలయా, గౌరవ అతిథిగా అసోసియేట్ ప్రొ.తమిళ్ సెల్వి వెలయుధం, యూనివర్సిటీ మలయా పాల్గొన్నట్లు చెప్పారు. రెండు విద్యాసంస్థల సీనియర్ అకడమిక్, రీసెర్చ్ నేతల సమక్షం ఈ వేడుకను భారత–మలేషియా విద్యా సహకారానికి గుర్తుండిపోయే ఘట్టంగా మార్చిందన్నారు.

# నైతిక విలువలతో వైద్యవృత్తిలో రాణించాలి

## - డాక్టర్ కె.కృష్ణయ్య

**మేడ్చల్, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి):** వైద్య వృత్తిలో నైతిక విలువలు పాటించాలని ఎంబీబీఎస్ పూర్తి చేసి పట్టా అందుకున్న యువ వైద్యులకు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి సీఈవో డాక్టర్ కే కృష్ణయ్య సూచించారు. మేడ్చల్ మండలం ఘనపూర్ లోని మెడిసిటీ మెడికల్ సైన్సెస్ ఇన్స్టిట్యూట్లో 2019 బ్యాచ్ విద్యార్థుల స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద ప్రజలకు మానవతా దృకృథంతో వైద్య సేవలు అందించాలన్నారు. వైద్యుడికి డబ్బు ప్రధానం కాదని, రోగులకు వైద్యం అందించడమే సంతోషాన్ని ఇస్తుందన్నారు. వైద్యుడి పట్ల రోగులకు నమ్మకం అవసరమని, నమ్మకం కోల్పోతే అనేక దుష్పరిమానాలకు దారితీస్తుందన్నారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రాణాలు కాపాడేదని గుర్తుంచుకోవాలన్నారు. మెడిసిటీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ జయ శివరామకృష్ణ మాట్లాడుతూ మంచి వైద్యులుగా సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. మా సంస్థ నుండి డాక్టర్లుగా తయారైనందుకు మేమెంతో



గర్విస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ దేవేంద్ర సింగ్ నేగి, ప్రొఫెసర్ ఈనాక్షి తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ శరత్, డాక్టర్ సాక్షి, డాక్టర్ నికిత, డాక్టర్ యశ్వంత్, డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ ఆకాంక్ష కు బంగారు పతకాలు అందజేశారు. కోర్సు పూర్తి చేసిన వారందరికీ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

# పేదల ఆకలి తీర్చేందుకే 'ఇందిరమ్మ క్యాంటీన్'



- కూకట్‌పల్లిలో కాంగ్రెస్ నేతల భోజన పరిశీలన
- ఆహార నాణ్యత, రుచిపై సంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు
- త్వరలో టిఫిన్ సేవలు ప్రారంభం: నేతలు

**కూకట్‌పల్లి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ క్యాంటీన్'లో పేదలకు అందుతున్న భోజనం నాణ్యత, రుచిని కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరిశీలించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు క్యాంటీన్‌ను సందర్శించి స్వయంగా భోజనం చేశారు. పప్పు, కర్రి, పచ్చడి తో భోజనం రుచిగా ఉన్నట్లు నేతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడ భోజనం చేస్తున్న స్థానికులతో నేతలు మాట్లాడి ఆహారం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజనం మాత్రమే అందిస్తున్నారు. రూ. 5 చెల్లించి పేదలు కడుపునిండా భోజనం చేస్తున్నారు. ఒక భోజనం పూర్తి ఖరీదు రూ. 29.83 కాగా, ఇందులో లబ్ధిదారుడు రూ.5 చెల్లిస్తుండగా, మిగిలిన రూ. 24.83ను జీహెచ్‌ఎంసీ సబ్సిడీ రూపంలో భరిస్తోంది. భోజనం నాణ్యత, రుచి చాలా బాగున్నాయని, ఇంత తక్కువ ధరలో మంచి ఆహారం దొరకడం సంతోషంగా ఉందని స్థానికులు నేతలకు తెలిపారు. ప్రజల నుంచి సానుకూల స్పందన రావడంతో నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సతీష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం, ఆకలి తీర్చాలనే సంకల్పంతోనే ఈ ఇందిరమ్మ క్యాంటీన్‌లను తిరిగి ప్రారంభించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజల శ్రేయస్సు కోసం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నేతలు ముఖ్యమైన ప్రకటన చేశారు. ప్రస్తుతం మధ్యాహ్నం 12:00 గంటల నుంచి 2:30 గంటల వరకు భోజనం అందిస్తుండగా, త్వరలోనే ఉదయం 7:00 గంటల నుంచి 9:30 గంటల వరకు కేవలం రూ. 5 కే టిఫిన్ సేవలను కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ నాయుడు, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, మేకల మైకల్, ఏఎంసి డైరెక్టర్ ఫణీంద్ర, డివిజన్ సీనియర్ నాయకులు రాజేష్ గౌడ్, కృష్ణారెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ లో బీసీ ఉద్యమ నేతల ఆందోళన

## అడ్డుకున్న పోలీసులు ఎల్బీనగర్ చౌరస్తా ట్రాఫిక్ జామ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుపై హైకోర్టులో స్టే విధించడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఉదయం ఎల్బీనగర్ రింగ్ రోడ్డు పై బైఠాయించి నినాదాలు చేస్తూ ప్రముఖ ఉద్యమ నేతలు నిరసన తెలిపారుబీసీలకు అన్ని రాజకీయ పార్టీలు కలిసి ద్రోహం చేస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించలేదని, బిజెపి బీఆర్ఎస్ పార్టీలు కుట్రపూరితంగా అమలు కాకుండా అడ్డుకుంటున్నాయని వారు ధ్వజమెత్తారు. బీసీలకు రిజర్వేషన్లు రావడాన్ని అగ్రకులాలు ఓర్వలేక పోతున్నాయని వారు విమర్శించారు.బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు చామకూర రాజు కె.వి గౌడ్, మావిండ్ల లింగేష్ యాదవ్, బొల్లంపల్లి ఆంజనేయులు, వేముల కొండల్ గౌడ్, సింగారం శ్రీనివాస్, తండా ఉపేంద్ర యాదవ్, గోరా శ్యామ్ సుందర్ గౌడ్ రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# దత్తాత్రేయ స్వామి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి


## - టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోగల శివాలయంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు నరసింహ ఆధ్వర్యంలో దత్తాత్రేయ స్వామి హోమ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమ క్రతువులో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మహాదేవుడు, దత్తాత్రేయ కృపతో ప్రజలందరూ బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, వరహాల స్వామి, మధురి రామ్, అరుణ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యా వాలంటిర్లకు అల్పహారం, భోజనం అందచేయండి

## హూప్ ఫౌండేషన్ చైర్మెన్ కోరిన శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** పల్స్ పోలియే కార్యక్రమంలో భాగంగా అదివారం శేరిలింగంపల్లి మండల పరిదిలోని 136 పల్స్ పోలియే బూత్లలో పనిచేసే సిబ్బందికి అల్పా హారం, మాధ్యాహ్నం భోజనం అందచేయాలని శేరిలింగంపల్లి వైద్య సిబ్బంది హూఫ్ పౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్కుమార్తో కోరారు. ఈ మేరకు వైధ్యాధికారి ఉమాదీపక హూప్ ఫౌండేషన్ ను విన్నవిస్తూ తయారు చేసిన వినతి పత్రంను వైద్య సిబ్బంది జె పాండు హూఫ్ ఫౌండేషన్ కార్యాలయంలో కొండ విజయ్కుమార్కు అందచేశారు. శేరిలింగంపల్లి మండల పరిదిలోని మొత్తం 136 పల్స్ కేంద్రాలతో పాటు బస్టాప్లతో పాటు రైల్వే స్టేషన్ లలో సైతం పల్స్ పోలీయే అందించే సిబ్బంది సూమారు 700 పైగా ఉంటారని, సిబ్బందికి ఉదయం టిఫిన్లతో పాటు భోజనాలు అందచేయాలని కోరారు. పల్స్ పోలీయే కార్యక్రమంలో అశావార్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు పాల్గొనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు.

# దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు**



**కూకట్ పల్లి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) :**పవిత్రమైన దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలుగా వెలుగొందుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు అన్నారు.వెంకటేశ్వర నగర్‌లో గల శ్రీ అభయాంజనేయ స్వామి సమేత శ్రీ కోదండరామాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు శుక్రవారం దేవాలయాన్ని దర్శించి ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణా లను చేపట్టడం బృహత్కర కార్యక్రమం అన్నారు. శ్రీ కోదండ రామస్వామి ఆలయ నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కె. పి. రాములు సాగర్, గౌరవాధ్యక్షులు వెంకట్ స్వామి సాగర్,అధ్యక్షుడు జె. సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శి చింతకాయల హనుమంతరావు (అనిల్), కోశాధికారి, కె. లక్ష్మణ్, జి.సంజీవరెడ్డి, కె. పి. రామ్ సాగర్, వేముల ఆంజనేయులు జి. యన్. రెడ్డి, వై. హరినాథ్, ఆర్. కె. దయాసాగర్, ఎన్. గంగాధర్ సాగర్, చంద్రమోహన్ సాగర్, శివసాగర్, శ్రీనివాస్ సాగర్, కిషోర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే మొదటిసారిగా రిజర్వేషన్ల కోసం కృషి చేస్తుంది కాంగ్రెస్ పార్టీ

**బీసీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు విఫలం చేస్తున్నారు**

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి**



**కూకట్ పల్లి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) :** బడుగు, బలహీన వర్గాల (బీసీ) అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిపై నీళ్లు చల్లటానికి బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం శివ చౌదరి మాట్లాడుతూ కొంతమంది బీసీ కుల సంఘ నాయకులు వారి స్వార్థం కోసం బిఆర్ఎస్, బీజేపీ కి తొత్తులుగా పనిచేస్తున్నారని, వారి రాజకీయా ఆటలో బీసీ లు బలి కావద్దని అన్నారు. దేశంలోనే మొదటిసారిగా జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ల కోసం కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని గర్వంగా చెప్పుకుంటామని అన్నారు. గుర్తుంచుకోండి బీసీ సోదరులారా! బీసీ రిజర్వేషన్లు సాధించాలంటే కాంగ్రెస్ తప్పనిసరిగా జూబ్లీహిల్స్ ఎన్నిక గెలవాలి, లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రతి ప్రయత్నానికి బిఆర్ఎస్, బిజెపి అడ్డు తగులుతూనే ఉంటాయని, ఆ రెండు పార్టీలు ఒక్కటే, తోడుదొంగలు అని అన్నారు. అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీతో ప్రజలు మమేకమై జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి**

**బండ్లగూడ జాగీర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి అన్నారు. రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ లోని ప్రాథమిక వైద్య కేంద్రాన్ని ఆకస్మికంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి తనిఖీలు నిర్వహించి, ప్రాథమిక వైద్య కేంద్రంలోని వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.అక్కడ అందుతున్న వైద్య సేవలు మరియు సిబ్బంది హాజరు తదితర విషయాలను పరిశీలించారు. ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలని, సేవా భావంతో మెలగాలని సిబ్బందికి సూచించారు. జిహెచ్ఎంసి మరియు మున్సిపల్ సిబ్బంది సహకారంతో పారిశుద్ధం పట్ల ప్రజలకు అవగాహన కల్పించి కీటక జనిత వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలు మరియు చిన్నపిల్లలకు టీకాలు సకాలంలో వేయించాలని సూచించారు. అదేవిధంగా బీపీ షుగర్ వంటి వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కలిగించాలని కోరారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రాకేష్, రూరల్ హెల్త్ సెంటర్ నార్సింగి వైద్యాధికారిని శ్రీమతి సత్యరత్న, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల్లో గడ్డమీద అక్షిత ముదిరాజ్ కు ప్రథమ బహుమతి

**హైదరాబాద్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ పారిశ్రామికవేత్త రతన్ టాటా మొదటి వర్ధంతి సందర్భంగా మెహిదీపట్నంలోని సేయింట్ ఆన్స్ మహిళ కళాశాలలో ఏర్పాటుచేసిన సదస్సులో పాతబస్తీ ఉప్పు గూడా లలితబాగ్ కు చెందిన న్యూ మాస్టర్ మైండ్ కళాశాల విద్యార్థిని గడ్డమీద అక్షిత ముదిరాజ్ కు కళాశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఆంగ్ల భాషలో ప్రథమ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం, ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్ ఏ.పాట్రిక్, సెంటెన్స్ కళాశాల మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ విజయ రాణి అక్షిత ముదిరాజ్ కు శాలువా, మెమెంటో, పూలమాల, ప్రశంసాపత్రంతో సన్మానించి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది మహమ్మద్ షరీఫ్, జి.వేణుగోపాల్




తో పాటు న్యూ మాస్టర్ మైండ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, శ్యామల తదితరులు అక్షితకు శుభాకాంక్షలు తెలిపారు.

# శబరిమల యాత్రకు కాలినడకన బయలుదేరిన అయ్యప్ప భక్తుడు విజయ్ గురు స్వామి



**బాలానగర్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) :** అయ్యప్ప స్వామి దీక్ష తీసుకొని కేరళలోని శబరిమల యాత్రకి కాలినడక బయలుదేరారు ఓ భక్తుడు. 21వ సారి అయ్యప్ప మాల వేసుకుని సందర్భంగా పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ ఇంద్రా గాంధీపురం కు చెందిన విజయ్, శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో సనత్ నగర్ అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేదమంత్రోత్సవాల నిర్వహించి స్వామీ ఇరుముడి కట్టారు. అనంతరం ఫతేనగర్ శివాలయంలో అన్నప్రసాదం స్వీకరించి శుక్రవారం ఉదయం సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయం వరకు మహా పాదయాత్ర ప్రారంభించారు. సందర్భంగా విజయ స్వామి మాట్లాడుతూ సుమారు 1300 కిలోమీటర్ల పాదయాత్ర 38 రోజులు పాటు కొనసాగుతుందని తెలిపారు. రోజుకు 30 నుంచి 35 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ అయ్యప్ప స్వామి దేవాలయం ఏలిజాల యాదగిరి గురుస్వామి, శ్రీ ధర్మశాస్త్ర భజన మండలి ఆర్ కే రాజు గురు స్వామి, శ్రవణ్ స్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14, 15న మున్సిపల్ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

**- బండ్లగూడ మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సుభాష్**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)** ఈనెల 14, 15న మున్సిపల్ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని బండ్లగూడ మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సుభాష్ పిలుపునిచ్చారు.శుక్రవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండలం బండ్లగూడ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండ్లగూడ మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సుభాష్ హాజరై మాట్లాడుతూ ఈనెల 14,15 తేదీలలో రంగారెడ్డి జిల్లాలోని తుర్కయంజాల్ లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఐదవ రాష్ట్ర మహాసభ జరుగుతుందని ఈ మహాసభలను కార్మికులందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మున్సిపల్ యూనియన్ రాష్ట్ర మహాసభలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రెండు రోజులు చర్చించి కార్మికుల సమస్యలపై భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. మున్సిపాలిటీ కార్మికులందరికీ కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలి ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలి పర్మనెంట్ చేయాలి, అధికారుల వేధింపులు అరికట్టాలి అనే ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సురేష్. మల్లేష్. రాజు. రాము.కోశాధికారి రావుల కొల్లు నరేందర్ . శ్యామ్. సహాయ కార్యదర్శులు నవీన్, లక్ష్మీనారాయణ, శ్రీధర్, అర్జున్, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్, జగన్, తోఫిక్, వెంకటేష్, భారతమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం తర్వాతే సిసి రోడ్ వేయాలి

**-మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**జిహెచ్ఎంసి అధికారులతో కలిసి మైలార్దేవుపల్లిలో పర్యటించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)** అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం తర్వాతే సిసి రోడ్ వేయాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని మైలార్దేవుపల్లి విలేజ్ హనుమాన్ దేవాలయం ప్రాంతం లో అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా నిర్మించిన %జజ% రోడ్డు పనులను అదే విధంగా దెబ్బతిన్న భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పనులను శుక్రవారం జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యూ ఎస్బి మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కాలనీవాసులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందుగా భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ మరమ్మతు పనులు చేసిన అనంతరం నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలని అధికారులకు బస్తి వాసులకు తెలియజేశారు. మరి కింది రోజులలో నూతన భూగర్భ డ్రైనేజ్ పైపులైన్ వ్యవస్థ పనులు కూడా ప్రారంభం అవుతాయని బస్తి వాసులకు తెలియజేశారు.ప్రజలకు ఇబ్బందులు డివిజన్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఎక్కడ కూడా నాణ్యత లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. మైలార్దేవుపల్లి డివిజన్ను అన్ని రంగాల్లో గ్రేటర్ హైదరాబాద్ లోని ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటానన్ని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిఈ దివ్య జ్యోతి, ఎఈ నరసింహ మూర్తి, భాను, లోక్ నాథ్, నాయకులు పాండు యాదవ్, రావుల భాస్కర్, దేవులపల్లి స్వామి, నోముల పవన్ యాదవ్, బుచ్చి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివ, రాజు, నిఖిల్, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ హరీష్, భాను, జిహెచ్ఎంసి జవాన్ శేఖర్, విజయ్,ఎస్ఎఫ్ఏ సంగీత, శానిటేషన్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదాల నివారణకై అగ్నిమాపక శాఖ మాక్ డ్రిల్.




**సికింద్రాబాద్ అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)** సికింద్రాబాద్ ఆర్ పి ఎఫ్,సికింద్రాబాద్ అగ్నిమాపక శాఖ సహకారంతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అగ్నిమాపక భద్రతపై సమగ్ర వర్క్‌షాప్,మాక్ డ్రిల్ శుక్రవారం విజయవంతంగా నిర్వహించింది.ఈ సందర్భంగా సికింద్రాబాద్ ఆర్ పి ఎఫ్ సిఐ బిఎస్ సరస్వత్ మాట్లాడుతు ప్రయాణికులు,సిబ్బందికి సురక్షితమైన,భద్రమైన వాతావరణాన్ని నిర్ధారించడంలో నిబద్ధతను పెంపొందించడానికే ఈ మాక్ డ్రిల్ అని తెలిపారు.అగ్ని సంబంధిత సంఘటనలను నిరోదించడంలో రైల్వే సిబ్బంది, అత్యవసర ప్రతిస్పందనదారుల మధ్య సంసిద్ధత,సమన్వయాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని తెలిపారు.అదేవిదంగా రైళ్లలో అగ్ని ప్రమాదాల సమయంలో రెస్క్యూ ఆపరేషన్లు,అగ్నిమాపక యంత్రాలను ఉపయోగించి మంటలను ఆర్పే పద్ధతులు వంటి కీలకమైన అంశాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఓ శంకర్,సికింద్రాబాద్ ఆర్ పి ఎఫ్ ఎస్ఐ ఎం వెంకట్ రెడ్డి,ఎస్ఐపిఎఫ్ బి సుబ్బారావు,వివిధ విభాగాలకు చెందిన ఆర్పిఎఫ్ సిబ్బంది,అగ్నిమాపక శాఖ అధికారులు,వాణిజ్య,శుభ్రపరిచే సిబ్బంది,హాకర్లు,పోర్టర్లు,ఆటో డ్రైవర్లు,రైల్వే అధికారులతో సహా 120మంది సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ శ్రీ సేల్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్బీనగర్ పరిధిలోని పనామా ఆర్చ్ ఏ ఆర్ టి సినిమా హాల్ ప్రక్కన వనస్థలిపురం లో మెగా ఎగ్జిబిషన్ ఎస్ శ్రీ ఈవెంట్స్ ఘనంగా ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి, విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా ప్రారంభించారు. స్వప్న, సబిత శ్రీలత మహిళా మణులు కలిసి ఎస్ శ్రీ ఈవెంట్ పేరుతో ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతతో కూడిన పాపప్ సారీస్, జువెలరీ ఐటమ్స్,శారీస్ తమ వద్ద సరసమైన ధరలకే లభిస్తాయని వారన్నారు.ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మాదిగల అలయ్ బలయ్ ని జయప్రదం చేయండి

**- 5వ మాదిగల ఆత్మీయ కలయిక**

**- మహా ఎంఆర్పిఎస్ పిలుపు**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 10: ప్రజా జ్యోతి** తరతరాలుగా వెనుకబాటుతనానికి గురవుతున్నటువంటి మాదిగలు ఏకం కావాలని మాదిగ రిజర్వేషన్ ఫలితాలు అందరికీ దక్కాలని పలు ఉద్యమ సంఘాల నాయకులు అన్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ మాదిగల ఐక్యత, ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే "మాదిగల అలయ్ బలయ్" వేడుకలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని సామాజిక సమరసతను బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. "మాదిగ సమాజ అభివృద్ధి కోసం పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరూ ఈ వేడుకకు రావాలని, ఇది కేవలం సాంస్కృతిక వేడుక మాత్రమే కాక, సమాజ ఐక్యతకు ప్రతీక" అని పేర్కొనారు. ఈనెల 12వ తారీకు విఐపి ఫంక్షన్ హాల్ సూరారం విలేజ్ లో జరిగే ఐదవ మాదిగల ఆత్మీయ కలయిక మాదిగల అలైబలై కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారుడు దరువు అంజన్న, ప్రజా కవి మోహన్ బైరాగి, డప్పు రామస్వామి,జోగు వెంకట్, జుట్టు సాయిలు,వాసాల బాలరాజ్, సాయిరాజ్, నామ మోహన్, సాయి రాజ్, దళిత కాలకారుడు దుడ్డు రాహుల్,సాయి తదితరులుపల్గొనారు.

## ఘనంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ అధికారులు సిబ్బంది**



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 10(ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జన్మ దినము సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సుదీర్. డి ఆర్ ఓ మంగీ లాల్ , డి ఆర్ డి ఎ శ్రీనివాస్ , ఆర్ డి ఓ వాసు చంద్ర జిల్లా అధికారులు అందరు కలెక్టర్ కి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఏ ఓ , తహసిల్దార్లు, కల్లెక్ట్రేట్ కార్యాలయ సిబ్బంది అందరి సమక్షంలో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో అతిపెద్ద కార్గో విమానం ల్యాండింగ్

**అబిదాబి నుండి శంషాబాద్ విమానాశ్రయం వచ్చిన కార్గో విమానం**

**దుబాయ్ కి తిరిగి ప్రయాణమైన విమానం**




**రాజేంద్రనగర్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)** అతిపెద్ద కార్గో విమానం శుక్రవారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది. అబుదాబి నుంచి మధ్యాహ్నం వచ్చిన వచ్చింది. (అట్నోఓ ఏఎన్ 124, 100%వీ%) రస్లాన్ అని పిలిచే కార్గో విమానం చార్కోల్ తీసుకొచ్చింది. ఇక్కడ అన్లోడ్ అనంతరం సాయంత్రం తిరిగి దుబాయ్ వెళ్ళిపోయింది. ఈ అతిపెద్ద కార్గో మిలిటరీ ట్యాంక్లు, చిన్న సైజ్ యుద్ధ విమానాలు, కొండల్లో తవ్వడానికి ఉపయోగించే టన్నెల్ బోరింగ్ హిమాలయాల్లో కొండలను తొలిచి రోడ్లు వేయడానికి ఉపయోగించే పరికరాలు తరలించే సామర్థ్యం ఉన్నట్లు ఏర్పాటు వర్గాలు వెల్లడించాయి. విమానం బరువు లక్ష 81 వేల కిలోలు ఉంటుంది. అతిపెద్ద లోహ విహంగం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోవడంతో విమానాశ్రయ అధికారులు సాధర స్వాగతం పలికారు.

# మా హక్కులు సాధించేంతవరకు పోరాటం ఆగదు

**- ఎల్బీనగర్ లో బీసీ ఉద్యమ నేతల ఆందోళన**

**- అడ్డుకున్న పోలీసులు ఎల్బీనగర్ చౌరస్తా ట్రాఫిక్ జామ్**

**- బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం సభ్యులు కె.వి గౌడ్**




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుపై హైకోర్టులో స్టే విధించడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఉదయం ఎల్బీనగర్ రింగ్ రోడ్డు పై బైఠాయించి నినాదాలు చేస్తూ ప్రముఖ ఉద్యమ నేతలు నిరసన తెలిపారుబీసీలకు అన్ని రాజకీయ పార్టీలు కలిసి ద్రోహం చేస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించలేదని, బిజెపి బీఆర్ఎస్ పార్టీలు కుట్రపూరితంగా అమలు కాకుండా అడ్డుకుంటున్నాయని వారు ధ్వజమెత్తారు. బీసీలకు రిజర్వేషన్లు రావడన్ని అగ్రకులాలు ఓర్వలేక పోతున్నాయని వారు విమర్శించారు.బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు చామకూర రాజు  కె.వి గౌడ్, మావిండ్ల లింగేష్ యాదవ్, బొల్లంపల్లి ఆంజనేయులు, వేముల కొండల్ గౌడ్, సింగారం శ్రీనివాస్, తండా ఉపేంద్ర యాదవ్, గోరా శ్యామ్  సుందర్ గౌడ్ రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# 5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

**అక్టోబర్ 12వ తేదీన జరగనున్న పల్స్ పోలియోకు ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పర్యవేక్షణ లో పూర్తి**

**- రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)** 5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి అన్నారు.అక్టోబర్ 12వ తేదీన జరగనున్న సబ్ నేషనల్ ఇమినైజేషన్ దినోత్సవం లో భాగంగా పల్స్ పోలియోనిర్వహణ కార్యక్రమం మన రాష్ట్రం లోని ఐదు జిల్లాలలో ఏర్పాటు చేస్తున్నారు. హనుమకొండ, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, రంగారెడ్డి మరియు సంగారెడ్డి జిల్లాలో ఈ పోలియో దినోత్సవం జరుపుతున్నారు. భారతదేశము పోలియో రహిత దేశమే కానీ కొన్ని దేశాల్లో పోలియో ఇప్పటికీ ఉంది మరియు మళ్ళీ తిరిగి రావచ్చు. మీ పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయొద్దని పోలియో మోతాదును ప్రతిసారి ఇవ్వాలని పోలియోపై విజయం సాధించడంలో దేశానికి తోడ్పడాలని రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి పిలుపునిచ్చారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పర్యవేక్షణ లో పూర్తి ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలో పట్టణ ప్రాంతంలో 1,99,967 మందికి గ్రామీణ ప్రాంతంలో 2,20.944 మొత్తం 4,20,911 0 నుండి 5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాట్లు పూర్తయినట్లు డాక్టర్ లలితా దేవి గారు తెలిపారు. ఇందుకుగాను పట్టణ ప్రాంతంలో 422 పోలియో చుక్కల కేంద్రములు, గ్రామీణ ప్రాంతంలో 1129 పోలియో చుక్కల కేంద్రంలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 155 మంది రూట్ సూపర్వైజర్లు 6204 మంది బూత్ టీమ్ నెంబర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 9 మొబైల్ టీంలు 18 ట్రాన్సిట్ పాయింట్స్ అనగా బస్టాండ్లు మరి ఇతర కూడలిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం పర్యవేక్షించడానికి 12 మంది జిల్లా అధికారులను వివిధ రూట్ ల లో నియమించారు. ఇటుకబట్టీలు మరియు నిర్మాణం అవుతున్న బిల్డింగుల వద్ద ఉన్న చిన్నారులు కూడా పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, నర్సింగ్ అధికారులు, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న 0 నుండి 5 సంవత్సరాల పిల్లలందరికీ 12వ తేదీన బూతులలో పోలియో చుక్కలు వేస్తారని మిగిలిపోయిన వారికి 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు గృహ సందర్శన చేసి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.

# హైదరాబాద్ అడ్డాగా డ్రగ్స్ విక్రయాలు

**- అంతర్ రాష్ట్ర డ్రగ్స్ రాకెట్ ని పట్టుకున్న రాచకొండ కమిషనర్ రేట్ పోలీస్ టీం**

**- రాచకొండ పోలీస్ కమిషనర్ ఐపీఎస్ సుధీర్ బాబు**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** అంతర్రాష్ట్ర డ్రగ్స్ అమ్మకాలు కొనసాగిస్తున్న ముఠాను సంయుక్తంగా మల్కాజ్ గిరి ఎస్ఓటి, కీసర పోలీసులు పట్టుకోవడం జరిగింది. రాజస్థాన్ చెందిన వ్యక్తి లోకేష్ భారత్ అతని తల్లిదండ్రులు వ్యవసాయ పనులు చేసుకునేవారు అతడు టెన్త్ వరకు చదివాడు తర్వాత బట్టల షాపులో కొద్ది రోజులు పని చేశాడు డెలివరీ బాయ్ గా పని చేసేవాడు షార్ట్ టర్మ్ లో హెూటల్ మేనేజ్ మెంట్ చేశాడు కొంతకాలం గోల్డెన్ ఫామ్ హెూటల్ లో పనిచేయడం జరిగింది అక్కడ హెూటల్ మేనేజ్ మెంట్ మారిన తర్వాత అతన్ని జాబ్ నుంచి తీసివేయడం జరిగింది మూడు నెలలు ఖాళీగా ఉన్నాడు ఆ తర్వాత జగదీష్ గుజ్జర్ తో పరిచయం ఏర్పడింది ఆ పరిచయం కాస్త డ్రగ్స్ అమ్మకాల వైపు కొనసాగించారు త్వరగా లక్షాధికారి కావాలన్నా కోరిక ఒక డ్రగ్స్ దందాకు తెరలేపారు. హైదరాబాద్ చెన్నై ఏరియాలలో డ్రగ్స్ అమ్మకాలు కొనసాగించారు ఆగస్టులో కూడా హైదరాబాద్ రావడం జరిగింది. అప్పుడు కూడా డ్రగ్ అమకాలను చేపట్టారు రెండు కిలోల ఓపియంని చేరడం జరిగింది కాచిగూడ రైల్వే స్టేషన్ పరిధిలో జగదీష్ గుజ్జర్ ఆ తర్వాతకి వారి యొక్క ప్లాన్ మార్చుకున్నారు. రాకేష్ భారత్ 8-10-2025న రాజస్థాన్ లో ట్రైన్ ఎక్కడం జరిగింది 7 కేజీల ఓపియం ని అదే విధంగా 2 కేజీ పాపి స్ట్రా డ్రగ్స్ హైదరాబాద్ లో చేరవేయడం కోసం ట్రైన్లో హైదరాబాద్ చేరుకుని కుందనంపల్లి ఓఆర్ఆర్ రోటరీ మీదికి రావడం జరిగింది అక్కడ పిఎస్ కీసర వారిని పట్టుకోవడం జరిగింది ఓపియం అండ్ పాపి స్ట్రా అది రిసీవ్ చేసుకోవడానికి గుర్తుతెలియని వ్యక్తి ఒకరు రావడం జరిగింది ఇది 11 గంటలకు ఎస్ఓటి మల్కాజ్ గిరి పోలీస్ మరియు కీసర వారు ఒకపక్క ప్రణాళికతో పట్టుకోవడం జరిగింది రాచకొండ కమిషనరేట్ జి సుధీర్ బాబు  ఐపీఎస్ కమిషనర్ పోలీస్ వారి యొక్క డైరెక్షన్ లో ఈ యొక్క అంతర్రాష్ట్ర డ్రగ్స్ అమ్మకాలు కొనసాగిస్తున్న వారిని అరెస్టు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో జి సుధీర్ బాబు  ఐపీఎస్ పీవీ పద్మజ ఐపీఎస్, డీసీపీ మల్కాజ్ గిరి శ్రీ రమణారెడ్డి, డిసిపి ఎస్ఓటి మల్కాజ్గిరి అండ్ భువనగిరి ఎన్ నర్సింహారెడ్డి, ఏడిసిపిఎస్ ఓటీ ,సీసీ అంజయ్య ఇన్ స్పెక్టర్ జానయ్య, ఎం సాయి కుమార్ సిబ్బంది మల్కాజ్ గిరి జోన్ సిఐ ఆంజనేయులు ఇన్ స్పెక్టర్ కీసర వీరందరూ యొక్క సంయుక్తంలో పట్టుకోవడం జరిగింది  అని తెలియజేశారు

# జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు

**క్రీడాకారుల్ని అభినదించిన ఎంఈఓ, జిహెచ్ఎం**

**జోనల్ స్థాయి క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు**

**గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానం**

**పిఈటి మల్లేష్ కు స్థానిక యూత్ సభ్యుల సన్మానం**

**యాచారం, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** క్రీడాకారులు ఉత్తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించడం వల్లే విజేతలుగా నిలుస్తారని ఎంఈఓ పాండురంగారెడ్డి జిహెచ్ఎం నరసింహ అన్నారు. ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడల్లో యాచారం జడ్పీ హైస్కూల్ కు చెందిన విద్యార్థులు అండర్ 14 విభాగంలో బాలికలు ద్వితీయ బహుమతి తోపాటు అండర్ 17 విభాగంలో 3వ స్థానం కైవసం చేసుకోగా దసరా సెలవుల్లో బూడిద రాంరెడ్డి నిర్వహించిన స్టేట్ లెవెల్ ఉమెన్స్, పాఠశాల స్థాయి విభాగంలో మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన వారందరినీ అభినందిస్తున్నామని ఎంఈఓ, జిహెచ్ఎం అన్నారు. విద్యార్థి దశలోనే చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల వల్ల విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. లక్ష్యం ఎంచుకొని లక్ష్యం నెరవేరేలా పట్టుదలతో రాణించాలన్నారు. జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైన వారు జిల్లా స్థాయిలో పాల్గొననున్నారని పిఈటి మల్లేష్ చెప్పారు. ఎంపికైన క్రీడాకారుల్ని, పిఈటిని స్థానిక యూత్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో శ్రీదేవి, భోజయ్య, లక్ష్మయ్య ఇతర టీచర్లు ఉన్నారు.



# పోర్ట్‌ఫోలియోను నాయకత్వ నైపుణ్యాలను మరింత బలోపేతం చేసిన ఏసిఎం ఈ గ్రూప్

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** ప్రారంభంలో, ఎంఎన్ఆర్ఇ, ఏసీఎంఈ గ్రూప్‌ను ఏ ఎల్ఎంఎం లో చేర్చింది, దీని ద్వారా సౌర మాడ్యూల్ తయారీదారుగా సంస్థ విశ్వసనీయత మరింత బలోపేతమైంది. పునరుత్పాదక పరికరాల తయారీ వ్యాపారాన్ని వ్యూహాత్మకంగా విస్తరించేందుకు, ఏసిఎంఈ గ్రూప్ కింద ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసింది. రూ. 230 కోట్ల పెట్టుబడితో జైపూర్‌లో వార్షికంగా 1.2 జి డబ్ల్యూ సామర్థ్యంతో ఏర్పాటైన ఆధునిక సౌర మాడ్యూల్ తయారీ సౌకర్యం, యుటిలిటీ-స్కేల్ పవర్ ప్లాంట్లు, కేయూఎస్ యుఎం ప్రాజెక్టులు, ఎగుమతి అవకాశాలు,రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్‌ల వంటి విభిన్న వినియోగాలకు అధిక సామర్థ్య మాడ్యూల్‌లను ఉత్పత్తి చేయడానికి రూపుదిద్దుకుంది. ఏఎల్ఎంఎం చొరవ భారతదేశం యొక్క మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని బలపరుస్తూ,స్థానిక తయారీని ప్రోత్సహించడం, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విధానం ద్వారా దేశవ్యాప్తంగా జరిగే సంస్థాపనల్లో దేశీయంగా తయారైన అధిక నాణ్యత సౌర మాడ్యూల్‌లు వినియోగించబడటం నిర్ధారించబడుతుంది, తద్వారా భారతదేశం యొక్క పునరుత్పాదక ఇంధన లక్ష్యాల సాధన దిశగా కొనసాగుతుంది. సంస్థ వ్యాపార ప్రణాళికలపై వ్యాఖ్యానిస్తూ, మిస్టర్. జితేంద్ర అగర్వాల్, సిఓఓ, ఏసీఎంఈ రెన్యువబుల్ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ బిజినెస్ ఇలా అన్నారు,పునరుత్పాదక పరికరాల తయారీ రంగంలో మా వ్యూహాత్మక ప్రవేశం, భారతదేశం స్వచ్ఛ ఇంధన మార్గంలో అర్థవంతమైన పాత్ర పోషించాలన్న మా సంకల్పానికి ఒక కీలక మైలురాయిగా నిలుస్తుంది. కొత్త సామర్థ్యాల విస్తరణ, పెట్టుబడుల పెంపు తయారీ మౌలిక సదుపాయాల బలోపేతం ద్వారా ఈ వ్యాపారాన్ని తదుపరి దశకు తీసుకెళ్లడానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### ఎంఈఓ పాండురంగారెడ్డి
### ఉపాధ్యాయులకు మండల స్థాయి ఉత్తమ అవార్డులు
### సన్మానం, ప్రశంసాపత్రాలు మెమొంటోల బహుకరణ



**యాచారం, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంఈఓ పాండురంగారెడ్డి అన్నారు. ఎంఈఓ ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 32 మంది ప్రతిభావంతులైన ఉపాధ్యాయులకు మండల స్థాయి ఉత్తమ అవార్డులను బహుకరించి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించి ప్రశంసాపత్రాలు, మెమొంటోలు అందజేశారు. అనంతరం ఎమ్ఈఓ మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో జ్ఞానాన్ని నింపి తద్వారా వారిలో ఆలోచన విధానాన్ని పెంపొందింపజేసి ఆదర్శవంతులుగా తీర్చిదిద్దుతారని అన్నారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక భూమిక పోషిస్తున్నారని వారి కృషి వల్లే విద్యార్థుల భవిష్యత్తు బలపడుతుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో విద్య నాణ్యతను పెంపొందించడంలో ముందు ఉండాలన్నారు. అవార్డులు ఉపాధ్యాయుల్లో మరింత బాధ్యతను పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, పలువురు టీచర్లు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు మనిషికి ఎంతో ఉత్సహాన్ని ఇస్తాయి



**మొయినాబాద్: అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)** విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో ఉత్సహాన్ని ఇస్తాయని.. విద్యతో పాటు అందరూ క్రీడల్లో రాణించాలని మొయినాబాద్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త మాణిక్రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 69వ ఎస్ఎఫ్ మండల స్దాయి క్రీడల పోటీలు చేవెళ్ల డివిజన్ స్థాయి క్రీడాకారులను ఎంపిక చేయడంలో వివిధ క్రీడలను పోటీలను నిర్వహించగా ఆయన తన తండ్రి కీ.శే కొత్త ఎ అనంతరెడ్డి జ్ఞాపకార్థం తన సొంతడబ్బులతో శుక్రవారం ఏర్పాటు చేయగా ప్రారంభించారు. ఈ క్రీడల పోటీలు కీ.శే కొత్త అనం తరెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించారు. ఈ సందర్భంగా మొయినాబాద్ బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు కొత్త మాణిక్రెడ్డి, మండల విద్యాధికారి మల్లయ్యలు పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు మానసికోల్లాసానికి క్రీడలు దోహద పడుతాయని పేర్కొన్నారు. మానసిక ఉల్లాసం కలిగించే క్రీడలపై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమేనని, ఓడిపోయామని చింతించకుండా గెలుపుకోసం ప్రయత్నించాలన్నారు. జీవితంలో స్థిరపడాలాన్నా, ఉద్యోగాలు సంపాందించాలన్నా భవిష్యత్తులో క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండలంలోని ఆయా పాఠశాలలకు చెందిన క్రీడకారులు వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు,

# పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

### - కీటక నియంత్రణ పరికరాలపై రైతులకు సూచనలు
### - మండల వ్యవసాయ అధికారి జి. తులసి

**కొడంగల్ అక్టోబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్:** రైతులకు పత్తి, కంది , వరి పంటలలో స్టిక్కీ ట్రాప్స్ (జిగురు అట్టలు) ఫెరోమోన్ ట్రాప్స్ వినియోగం గురించి వ్యవసాయ అధికారి జి. తులసి అవగాహన కల్పించారు, శుక్రవారం కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో పంటలను పరిశీలించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పరికరాల ఉపయోగం ద్వారా రైతులకు కీటక దాడులను ముందుగానే గుర్తించడం పంటలపై దాడి చేసే చీమలు, తెల్ల దోమలు, త్రిప్స్ వంటి పురుగులను ముందుగా గుర్తించవచన్నారు, పురుగుమందుల వినియోగం తగ్గింపుతో కీటకాల సంఖ్య తగ్గడం వలన రసాయన పురుగుమందుల వాడకాన్ని తగ్గించవచన్నారు, పురుగుమందుల ఖర్చు తగ్గి రైతులకు ఆర్థిక లాభం కలుగుతుందన్నారు, రసాయనాల వాడకం తగ్గడం వల్ల పర్యావరణం మట్టి ఆరోగ్యం కాపాడబడుతుందన్నారు, కీటక నష్టం తగ్గి పంట దిగుబడి నాణ్యత మెరుగుపడుతుందన్నారు,స్టిక్కీ ట్రాప్స్ (జిగురు అట్టలు) ఫెరోమోన్ ట్రాప్స్ పంటలలో సమర్థవంతమైన కీటక నియంత్రణ పద్ధతులు కావున, రైతులు వీటిని తప్పనిసరిగా తమ పొలాలలో ఉపయోగించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఈవో ఐసాక్ హెరాల్డ్.మెహన్ రెడ్డి.మెహన్.రాములు తదితరులు పాల్గొన్నారు.



# సికింద్రాబాద్‌లో న్యాయవాదిపై దాడి....

### - భూవివాదమే కారణం...





**సికింద్రాబాద్ అక్టోబర్10(ప్రజా జ్యోతి)**సికింద్రాబాద్ అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హస్మత్‌పేట్,ఛత్రిగడ్డ వద్ద న్యాయవాది మొయిజుద్దీన్ ఖాన్‌పై శుక్రవారం కొందరు దుండగులు,మహిళలు విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.సర్వే నెంబర్1లోని తన స్థలంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని తెలుసుకున్న మొయిజుద్దీన్ ఖాన్,దాని గురించి ప్రశ్నించేందుకు వెళ్లారు.ఆ సమయంలో అక్కడ ఉన్న కొందరు గుర్తు తెలియని వ్యక్తులు,మహిళలు ఆయనను లక్ష్యంగా చేసుకుని దుర్భాషలాడుతు దాడి చేశారు.ఈ దాడిలో ఖాన్‌కు గాయాలయ్యాయి.అ ంతేకాకుండా కొంతమంది దుండగులు గ్రానైట్ రాయితో ఆయన కారు అద్దాలను కూడా పగులగొట్టారని న్యాయవాది ఆరోపించారు.భయాందోళనకు గురైన మొయిజుద్దీన్ ఖాన్ అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.తన స్థలాన్ని కబ్జా చేసేందుకే కొందరు గుండాలతో ఈ దాడి చేయించారని ఆయన ఆరోపించారు.సదరు భూమిపై తమకే యాజమాన్య హక్కులు ఉన్నాయ ని,న్యాయస్థానం నుండి కూడా తనకు అనుకూలంగా తీర్పు వచ్చిందని ఆయన తెలిపారు.అయినప్పటికీ కొందరు వ్యక్తులు రాజకీయ పలుకుబడితో తనను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# హెల్ప్ ఆల్ సొసైటీ ఆశ్రమంలో ఘనంగా కండక్టర్ మణయ్యా జన్మదిన వేడుకలు



**మోమిన్ పెట్ అక్టోబర్ 10( ప్రజా జ్యోతి )**హెల్ప్ ఆల్ సొసైటీ స్థానిక ఆశ్రమ ప్రాంగణంలో ఆర్టీసీ కండక్టర్ మనయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మనయ్య కేక్ కట్ చేసి నిరుపేదలకు పండ్లు, ఆహార పదార్థాలు, పంపిణీ చేశారు.ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ం "మనయ్య ఎల్లప్పుడూ సేవా భావంతో ముందుంటారు. పేదల పట్ల ఆయనకు ఉన్న మానవత్వం అందరికీ ఆదర్శం" అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, స్నేహితులు, ఆర్టీసీ సహోద్యోగులు పాల్గొని మనయ్యకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.మనయ్య మాట్లాడుతూ ం "సమాజ సేవలో భాగంగా ఈ రోజు నిరుపేద పిల్లలతో కలిసి పుట్టినరోజు జరుపుకోవడం ఆనందంగా ఉంది. హెల్ప్ ఆల్ సొసైటీతో కలిసి ఇలాంటివి భవిష్యత్తులో మరిన్ని నిర్వహిస్తాను" అని తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య అవగాహన దినోత్సవం



**కోడంగల్ అక్టోబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్:** ప్రభుత్వ డీగ్రీ కళాశాల కొడంగల్ లో ప్రపంచ మానసిక ఆరోగ్య అవగాహన దినోత్సవం నిర్వహించారు, విద్యార్థులకు కళాశాల వృక్షశాస్త్ర విభాగం, యు అండ్ మి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు "విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై సామాజిక మాధ్యమాల ప్రభావం" అను అంశంపై రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీని నిర్వహించారు. ఉత్తమ రచనలకు రాష్ట్ర స్థాయిలో బహుమతులు అందజేయ బడుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి వారి శారీరక ఆరోగ్యంతో పాటుగా మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు, సామాజిక మాధ్యమాల ప్రభావం వల్ల విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించలేక పోతున్నారని వారు వాటికి దూరంగా ఉండటం మేలన్నారు, విద్యార్థులు సరైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని ఆ దిశగా సానుకూల ప్రయత్నం చేయడం వల్ల విజయం సాధించవచ్చని తెలిపారు,ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త్ర విభాగాధిపతి రఫియా ఖానం. ఐ.క్యూ.ఎ.సి కోఆర్డినేటర్ టి. రాంబాబు.అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడాలో రాణించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి**



**కోడంగల్ అక్టోబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక దేవి అన్నారు, శుక్రవారం కోడంగల్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో విద్యావంతుల వేదిక వితరణ చేసిన క్రీడా సామాగ్రిని విద్యాశాఖ అధికారి రేణుకా దేవి చేతుల మీదుగా ప్రధాన ఉపాధ్యాయులు రామ్ రెడ్డికి అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో పాఠశాలకు క్రీడ సామాగ్రి అందించడం ఆనందదాయకమన్నారు, విద్యార్థులు క్రీడల్లో పాల్గొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యావంతుల వేదిక కన్వీనర్ రవీందర్ గౌడ్. అనిల్ కుమార్. వేణుగోపాల్. నరహరి రెడ్డి ు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ మోసం బహిర్గతం..

**బీసీలను దారుణంగా మోసం చేసిన సీయం రేవంత్ రెడ్డి**

**న్యాయస్థానంలో నిలబడని జివో తో మభ్యపెట్టారు**

**కేంద్రంలో బీజేపీ కూడా వెన్నుపోటు పొడిచింది**

**బీసీలకు మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు**

**పరిగి మాజీ శాసనసభ్యులు కోప్పుల మహేష్ రెడ్డి**



**పరిగి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)** :స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఇన్ని రోజులపాటు మోసపూరితంగా వ్యవహరించిన తీరుపై బిఆర్ఎస్ పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హైకోర్టు ఇచ్చిన స్టే తో 42 శాతం రిజర్వేషన్లు పేరిట కాంగ్రెస్ సర్కారు ఇంతకాలం చేసిందంతా డ్రామా తప్ప మరొకటి కాదు అని రుజువైందని అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలు చట్టం పరీక్షకు నిలబడకుండా వ్యవహరించిన తీరు వల్లేనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయిందని మహేష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. కామారెడ్డి డిక్లరేషను కాలరాసి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని బీసీలను దారుణంగా మోసం చేశారని మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి ఆరోపించారు. కేవలం మభ్య పెట్టేందుకు తెచ్చిన జివో న్యాయస్థానాల్లో నిలబడదని బిఆర్ఎస్ చెప్పిన మాట అక్షరాల నిజమని తేలిపోయిందని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ముంగిట బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ మోసంను కోర్టు ఆపిందని, కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను ఎదుర్కొలేక ఎన్నికల వాయిదా కోసం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని వాడుకుందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి రావాలని తేల్చి చెప్పారు.

# చెల్లని జీవో ఇచ్చి బీసీలకు ద్రోహం

## - మాజీ జడ్పిటిసి కోట్ల మహిపాల్



**కోడంగల్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్ :** 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న కాంగ్రెస్ సర్కారు బీసీలకు ద్రోహం చేసిందని చెల్లని జీవో ఇచ్చి నమ్మించి వంచించిందని మాజీ జెడ్పిటిసి కోట్ల మహిపాల్ అన్నారు, శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజ్యాంగ సవరణతోనే బీసీ రిజర్వేషన్ల పెంపు సాధ్యమనే విషయాన్ని విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను నమ్మించి గొంతు కోసిందన్నారు, ప్రభుత్వం తప్పుదారిలో వెళ్తుందని, ఆర్డినెన్స్, జీవోలు కోర్టులో నిలబడవని మేధావులు సూచనలను పిల్లి శాపనార్థాలంటూ ఆనాడు సీఎం, మంత్రులు అపహాస్యం చేశారన్నారు,ఇప్పుడు హైకోర్టు స్టేను సాకుగా చూపుతూ ఇతర పార్టీలపై నెపం నెట్టి తప్పించుకునేందుకు యత్నిస్తున్నదన్నారు, బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించేందుకు జీవో ఇచ్చి మరో డ్రామాకు తెరలేపారని విమర్శించారు. 'ఇప్పటికైనా ఆయనకు బీసీ బిల్లులపై చిత్తశుద్ధి ఉంటే నాటకాలను కట్టిపెట్టి ఢిల్లీకి కదలాలన్నారు, అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ బీసీలకు అలవికానీ హామీలిచ్చి ఇప్పుడు మోసం చేస్తున్నదని ధ్వజమెత్తారు, బీసీ బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి తూతూ మంత్రంగా రాష్ట్రపతికి పంపిందని ఆరోపించారు, ఆమోదం కోసం ఏనాడూ చిత్తశుద్ధితో ప్రయత్నించలేదని విమర్శించారు. 56 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఏ ఒక్కరోజూ బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రాన్ని ఎందుకు అడగలేదన్నారు, . బీసీల ఓట్లు కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు, మోసం చేసిన కాంగ్రెస్పై బీసీ సమాజం తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు మాజీ సర్పంచ్ శిరీష రమేష్. కాశప్ప. మల్కరాజు. సంతోష్ కుమార్. బాల్ రాజు. గోపాల్. దస్తప్ప. చెన్నకేశవులు. వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మరోసారి మోసం చేశారు

## - కొడంగల్ తాలూకా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్ ఆవేదన



**కొడంగల్ అక్టోబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్** అన్ని రాజకీయ పార్టీలు కలిసి బీసీ రిజర్వేషన్లపై ఏకాభిప్రాయానికి రానందువలననే హైకోర్టు స్టే విధించిందని అన్ని రాజకీయ పార్టీలను బీసీలు క్షమించారని కొడంగల్ తాలూకా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్ అన్నారు, కోడంగల్ లోని ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన విధంగా శాసనసభలో తీర్మానం చేసి గవర్నర్ ఆమోదానికి పంపిందన్నారు, గవర్నర్ బిల్లును ఎందుకు ఆమోదించలేదో గవర్నర్ పై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదని అడుగుతున్నామనా ్నరు, జనాభా లెక్కలు తీసిన తర్వాత 42 శాతం రిజర్వేషన్లు అమలుకు అగ్రవర్ణాలు అడ్డు రావడం దురదృష్టకరం అన్నారు,అగ్రవర్ణాలలో పేదలకు ఈడబ్ల్యూఎస్ క్రింద 2 శాతం ఉన్నవారికి 10 శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు, అగ్రవర్ణాల్లో పేదలు ఉన్నందున మానవతా దృష్టితో అందరము సమానమనే భావనతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను బీసీలు అడ్డుకోలేదన్నారు, స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయిన ఈ దేశంలో బీసీలు స్థానిక సంస్థల్లో కూడా పరిపాలన చేయకూడదా అని ప్రశ్నిస్తున్నామన్నారు, చట్టాల సభలలో బీసీలకు రిజర్వేషన్లు లేవు అన్నారు, ఈ దేశంలో సంపద, వ్యాపారం, పారిశ్రామిక రంగం, రాజకీయ పదవులు అన్ని అగ్రవర్ణ చేతిలో ఉన్న బీసీలు ఏనాడు వ్యతిరేకించలేదన్నారు, రాష్ట్ర ప్రభుత్వం జనాభా లెక్కలు తీసిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు జీవో నెంబర్ 9 విడుదల చేస్తే దానిని అగ్రవర్ణాలు ఎందుకు అడ్డుకుంటున్నాయని ప్రశ్నిస్తున్నామన్నారు, ఈ దేశంలో సంపద సృష్టించేది, కష్టపడేది, అందరికీ సాయం చేసేది బలహీన వర్గాలేనని గుర్తించుకోవాలన్నారు, బీసీలను నయవంచన చేసిన అన్ని రాజకీయ పార్టీలకు వచ్చే ఎన్నికలలో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీ అని చెప్పుకునే బిజెపి పార్టీ నాయకులు, తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల కొరకు ఎందుకు ప్రయత్నించడం లేదని ప్రశ్నించారు.

# ఆశ వర్కర్లకు ఓపి డ్యూటీలు రద్దు చేయాలి

- సమన పనికి సమన వేతనాలు ఇవ్వాలి,
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీస వసతులు కల్పించాలి,
- అన్ని రకాల మందులు ఏర్పాటు చేయాలి,
- ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి,
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్,మహిపాల్,



**ధారూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి)**మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశ వర్కర్లు నిరసన తెలిపి ధర్నా కార్యక్రమం శుక్రవారం నాడు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా సిఐటియు అధ్యక్షులు ఆర్,మహిపాల్ పాల్గొని ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్,మ హిపాల్ మాట్లాడుతూ....ఆశ వర్కర్లతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేపించుకుం టున్నారని.ఓపి డ్యూటీలు రద్దు చేసి సమాన పనికి సమాన వేతనాలు అందించ ాలని సంవత్సరానికి మూడు యూనిఫాం లు అందజేయాలని రెగ్యులర్ గా వేతనాలు చెల్లించాలని ఆశా వర్కర్లపై పై అధికారుల వేధింపులు వెంటనే ఆపాలని పెరుగ ుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి నెల కనీస వేతనాలు 26వేల రూపా యలు అమలు చేయాలని అన్నారు.ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని నాగసముందర్.ధారూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా ఉన్నపోస్టులను వెంటనే భర్తీ చేసి డెలవరి పేషంట్ల కోసం ఆపరేషన్ థియేటర్ లు ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సుమారు 200.మంది వరకు ఓపి పేషెంట్లు హాస్పిటల్ కు వస్తున్నారని 24 గంటలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్ లు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అదనపు ఏఎన్ఎంలను అదే విధంగా అదనపు డాక్టర్ లను నియమించాలని ఇట్టి తెలంగాణ శాసన సభాపతి.సంబంధిత జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని.ఆయన అన్నారు.అనంతరం ధారూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నాయకులు సుదర్శన్,సతీష్,ఆశా వర్కర్లు,నర్సమ్మ.జ మున,నాగమణి,నీలమ్మ, లత,అనిత, సుగుణ,విజయలక్ష్మి,అర్చన,అనూష,తదితరులు పాల్గొన్నారు.